# మొహర్రం పురస్కరించుకొని పీర్ల పండుగ సందడి

**- గ్రామాలలో మూడు రోజుల నుండి పీర్ల సందడే సందడి**



తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై14: నర్సింహులపేట మండలం కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో మొహరం పండుగ పురస్కరించుకుని ఆదివారం భక్తులు చావడి వద్ద పీర్ల కొట్టం అలంకరించి భక్తిశ్రద్ధలతో సవార్లను నిలబెట్టారు. గ్రామంలో భక్తుల సౌకర్యం కోసం పీర్లను డప్పు చప్పుళ్ళతో ప్రదర్శనగా వీధులలో తిప్పారు.సైదాకు, పూలు, కుడుకల దండలు భక్తులు సమర్పించుకున్నారు. వాడవాడనా పీర్లను వచ్చిన వారికి భక్తులు ఇంటి ముందట నీళ్ళు పోసి తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో సోమక్క,సుగ్గని,నరసయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నూరు సంవత్సరాల వృద్ధురాలు అనారోగ్యంతో మృతి

**- గ్రామంలో వారి కుటుంబంలో విషాద ఛాయలు**



తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై 14: తొర్రూర్ మండలం మాటేడు గ్రామానికి చెందినదివంగత కొల్లావజ్జుల శ్రీహరి భార్య కొల్లావజ్జుల సావిత్రమ్మ (103) శనివారం రాత్రి స్వల్ప అనారోగ్యంతో మరణించారు.వీరికి సోమయ్య–శర్మిష్ఠ,రాధాకృష్ణమూర్తి –కమలమ్మ,వెంకటేశ్వరశర్మ– సీత అనే ముగ్గురు కుమారులు,కోడళ్ళతో పాటుగా అల్లుడు, శ్రీనివాసరావు –మాణిక్యమ్మ అనే ఏకైక కూతురు వీరికి కలిగిన సంతానం వీరితోపాటు మనుమండ్లు,ముని మనుమనులు, మనవరాళ్లు అందరిని చూసినా వృద్ధురాలు మృతి చెందడం గ్రామంలో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొంది.

# సకాలంలో వర్షాలు పడి ప్రజలు సుఖసంతోషాంగా ఉండాలి

**- బోనమెత్తిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై14: వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని హైదరాబాద్ నగరంలోని జ్యోతిరావు పూలే ప్రజా భవన్లో బోనమేత్తిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారితో పాటు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లు ఉన్నారు.

# విద్యుత్ ఘాతంతో రూ.50 వేల గేదె మృతి

తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై14: మండలంలోని చిన్ననాగారంలో కరెంటు షాక్ కు గురై పాడి గేదె మృతి చెందింది. బాధితుడు నాయిని మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం యధావిధిగా ఆదివారం గ్రామంలోని జంగిడి గేదెల తో మేతకు వెళ్ళింది. రైతులు తమ బోరు బావి వద్దకు తీసుకున్న విద్యుత్ కనెక్షన్ సర్వీస్ వైరు కిందికి ఉండటంతో గేదె మేత మేస్తూ ప్రమాదవశాత్తు వైర్ కు తాకింది. దీంతో విద్యుత్ ఘాతానికి గురై గేదె అక్కడికక్కడే మృతి చెందింద అని తెలిపాడు.రూ.50 వేలు అప్పుచేసి ఇటీవలనే కొన్న పాడి గేది మృతి చెందడంతో కన్నీటి పర్యంతమయ్యాడు.పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరాడు.



# పార్టీ ఫిరాయింపులు తప్పా... ప్రజా సమస్యలు పట్టవా?

**- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు జూలకంటి ప్రశ్న?**

తొలి అక్షరం/మిర్యాలగూడ,జూలై14: పార్టీ ఫిరాయింపులు తప్పా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమస్యలు పట్టడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు.ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఏడు నెలలు గడిచిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 40 రోజులు దాటిందని ఇప్పటివరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదని విమర్శించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పార్టీ ఫిరాయింపులపై దృష్టి పెట్టారని ధ్వజమెత్తారు.దేశ రాష్ట్ర ప్రయోజనాలను ప్రభుత్వాలు మర్చిపోయారని చెప్పారు.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అందులో ఒకటి రెండు హామీలు తప్ప మిగిలిన పథకాలు అమలు చేయడం లేదని చెప్పారు.రైతు భరోసా,రైతు రుణమాఫీ,పెన్షన్



పెంపు,వ్యవసాయ ప్రణాళిక,నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.రైతు భరోసా అమలు చేసేందుకు ఇప్పుడు రైతుల అభిప్రాయాలు సేకరించడం సరైనది కాదని ఆనాడు ఎన్నికల ముందు ఎవరి అభిప్రాయాలు తీసుకొని హామీ ఇచ్చారని ప్రశ్నించారు.రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న 13 సమస్యలపై ఇప్పటికే ముఖ్యమంత్రి,మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని లేకపోతే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు మొదలవుతాయని హెచ్చరించారు.మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన తప్పులనే మళ్లీ చేస్తుందని విమర్శించారు రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కోసం దృష్టి పెట్టడం లేదని కనీసం నిధులు తీయడంలో కూడా శ్రద్ధ చూపడం లేదన్నారు.కేవలం కాంగ్రెస్ను తిట్టేందుకే వారు ఉన్నట్లు కనిపిస్తుందని విమర్శించారు.ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమి రెడ్డి,రేమిడల పరుశు రాములు,పాదురీ శశిధర్ రెడ్డి, పగిడోజు రామ్మూర్తి,పత్తిపాక అప్పారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు,చారి తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి డిజి స్కూల్‌లో విద్యార్థులకు మానసిక రుగ్మతలపై అవగాహన సదస్సు

తొలి అక్షరం/చెన్నరావుపేట(నర్సంపేట),జూలై14: నర్సంపేటలో గీతాంజలి పాఠశాల యజమాని వేములపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో పిల్లలకు మరియు తల్లిదండ్రుల కు ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర,మోటో మైండ్ అకాడమీ సీఈవో మనోజ్ కుమార్ ల చే కెరీర్ పిల్లల మానసిక రుగ్మతలపై సూచనలు సలహాలను అందించడం జరిగిది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర మాట్లాడు తూ..పిల్లల విద్యను అభ్యసించే సందర్భం లో తలెత్తే మానసికమైన ఇబ్బందులకు సంబంధించిన పలు అంశాల సమస్యలను గురించి తల్లిదండ్రులకు వివరించడం తో పాటు సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు సెల్ ఫోన్ వల్ల ఎంతటి దుర్భరమైనటువంటి పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది.పెరుగుతున్న టెక్నాలజీకి అనుకూలంగా మంచి తో పాటు చెడు కూడా అంతే ప్రభావాన్ని చూపిస్తుంది అనే సందర్భాన్ని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా తల్లిదండ్రుల పూర్తి పర్యవేక్షణలో పిల్లలకు సరైనటు వంటి శారీరక మానసికమైనటు వంటి ఆరోగ్యాన్ని పొందడానికి కొన్ని సూచనలు చేయడం జరిగింది.అనంతరం వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ..సమాజంలో తల్లిదండ్రుల



గొప్పతనాన్ని తెలియజేస్తూ అలాగే వారి చిన్ననాటి పరిస్థితులను స్మరించుకుంటూ విద్యార్థి దశలో ఉన్నప్పుడు తనకేంతగా కుటుంబ ప్రోత్సాహం లభించిందో తెలియజేయడం జరిగింది.అలాగే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల కు సమాజంలో మొట్ట మొదటి గురువులు కాబట్టి వారి యొక్క పర్యవేక్షణ ఈ రోజుల్లో చాలా అవసరం అని గుర్తు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రులు,ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు,అకాడమీ అడ్వైజర్ విశ్వనాథన్,గీతాంజలి సంస్థల చైర్మన్ సుబ్బారావు, డైరెక్టర్ శ్రీరామ్ కిరణ్,రామకృష్ణ,రాహుల్ వర్మ, విజయేందర్,



జయశ్రీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి ప్రవీణ్ కుమార్,పాఠశాల బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

# మంద నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

తొలి అక్షరం/చెన్నారవుపేట,జూలై14:మండల కేంద్రంలోని లింగగిరి గ్రామాని కి చెందిన మంద నారాయణ అనారోగ్యంతో మరణించగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వారి స్వగృహానికి చేరుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామనంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కల పెల్లి రవీందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,గజ్జి రాజు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం కుమార్,మాదారపు చరణ్, కుమార్,మాజీ సర్పంచ్ లు మాధారపు భాస్కర్,భద్రు నాయక్,గుగులోత్ కృష్ణ,బాణోత్ శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,నాయకులు ప్రభాకర్ రావు,అనుముల సుధాకర్,సోమయ్య,మంద వేణు,మల్లం వేణు,సప్పిడి సాగర్,సట్ల నవీన్,సప్పిడి నరేష్,తాడెం ప్రభాకర్,మంద అఖిల్,చిన్న బాలరాజు, చిన్న రాజు,సట్ల వీరన్న,బూడిది వెంకన్న,రాయపురి సారయ్య,కుక్కల అశోక్,జక్కుల సాల్మన్,చిన్న కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం

తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై14:పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తను కకాపాడుకుంటాం మని ఎంపీ పోరింక బలరాం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ఆదివారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో బాలాజీ గార్డెన్ నందు జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ శాఖ అద్యక్షులు ఘనపురపు అంజయ్య అధ్యక్షతన నిర్వహించి సమావేశంలో ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ....తన గెలుపుకోసం కష్టపడ్డ కార్యకర్తను కప్పడుకోవాల్సిన బాధ్యత తనపై వుందని పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కృతనిశ్చయంతో ఉన్నాం అన్నారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికలను సవాలుగా తీసుకొని ప్రతి కార్యకర్త కష్టపడలని పార్టీ పరంగా ఎన్నికల్లో నిలబడిన నాయకులకు అండదండలు వుంటామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమలో వివిధ మండల అధ్యక్షులు కురెల్లి సతీష్,గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,చిట్టెం వెంకన్న,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మండల నాయకులు,జిల్లా నాయకులు సర్పంచులు,మాజి ఎంపీటీసీలు,మాజీ వార్డు సభ్యులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



